జూలపల్లి : కేక్ తినిపిస్తున్న రఘువీర్ సింగ్

కోల్‌సిటీ : ఆలయంలో పూజలు చేస్తునన్న కోరుకంటి చందర్

కొప్పుల మరిన్ని సేవలందించాలని..

కోల్‌సిటీ, ఏప్రిల్ 20: మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ జన్మదినాన్ని పురస్కరించుకొని రామగుండం మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ ఆదివారం జయదుర్గాదేవి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. తన రాజకీయ గురువు కొప్పుల ఈశ్వర్ నిండు నూరేళ్లు జీవించాలని ఆకాంక్షిస్తూ ఆయన పేరు మీద ప్రత్యేకంగా అర్చన చేయించారు. అనంతరం కొప్పుల ఈశ్వర్‌తో తనకున్న అవినావభావ సంబంధంను సోషల్ మీడియా వేదికగా చందర్ పార్టీ కార్యకర్తలతో పంచుకున్నారు.

ధర్మారం : కేక్ కట్ చేస్తున్న నాయకులు

కొప్పుల స్వగ్రామంలో సంబురాలు

జూలపల్లి, ఏప్రిల్ 20 : మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ స్వగ్రామం కుమ్మరికుంటలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆదివారం పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రఘు వీర్‌సింగ్ కేక్ కట్ చేసి పలువురికి పంచిపెట్టారు. ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. ఈశ్వర్ మరెన్నో జన్మదిన వేడుకలు నిర్వహించుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ విశారపు వెంకటేశం, మాజీ ఎంపీటీసీ సభ్యుడు తమ్మడవేని మల్లేశం, పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కుంట రాజేశ్వర్ రెడ్డి, నాయకులు కొత్త శ్రీధర్, దొంత తేజ, కొప్పుల శ్రీధర్, నల్లతీగల సతీశ్, కొప్పుల అభిజిత్, పొలవేని సతీశ్, బండి రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

ధర్మారం, ఏప్రిల్ 20: మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ జన్మదిన వేడుకలను బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాచూరి శ్రీధర్ ఆధ్వర్యం లో ఘనంగా నిర్వహించారు. పార్టీ నాయకులు కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంపిణీ చేశారు. జమ్మికుంట మండలం బిజిగిరి షరీఫ్ దర్గా వద్ద బీఆర్ఎస్వీ నాయకుడు ఎండీ అజాం బాబా ఆధ్వర్యంలో ప్రార్థనలు చేశారు.

రక్తదానం చేసిన బిఆర్ఎస్ నాయకులు

దొంగతుర్తిలో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, మాజీ ఎంపీటీసీ చొప్పరి చంద్రయ్య, గ్రామ శాఖ మాజీ అధ్యక్షుడు బాలసాని తిరుపతి గౌడ్, బండి శ్రీకాంత్ గౌడ్, ముదాం శ్రావణ్ కుమార్, సింగిల్ విండో డైరెక్టర్ సాయికుమార్, అలవాల సంతోష్, తమ్మడ వేణి అంజయ్య, చొప్పరి ప్రవీణ్, పాలకుర్తి చంద్రమౌళి, నాంపల్లి రాజేందర్, కారంగుల కిరణ్, బండి మహేశ్ తదితరులు రక్తదానం చేయగా పెద్దపల్లి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ వారు రక్తాన్ని సేకరించారు. ఆయా కార్యక్రమాల్లో నంది మేడారం సింగిల్ విండో చైర్మన్ ముత్యాల బలరాం రెడ్డి, వైస్ చైర్మన్ సామంతుల రాజ మల్లయ్య, డైరెక్టర్ భారత స్వామి, ఏఎంసీ మాజీ చైర్మన్లు కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి, గుర్రం మోహన్ రెడ్డి, మాజీ ఎంపీటీసీలు తుమ్మల రాంబాబు, మిట్ట తిరుపతి, నాయకులు బద్దం సుజాత, గౌరీ ఎల్లయ్య, ఎండి రఫీ, ఆవుల లత, నాయకులు పాల్గొన్నారు పాకాల రాజయ్య, పూస్కురు రామారావు, పాక వెంకటేశం ,దేవి నళినీకాంత్, దేవి వంశీ కృష్ణ, కూరపాటి శ్రీనివాస్, నాడెం శ్రీనివాస్, ఆవుల శ్రీనివాస్, ఆవుల వేణు, కాంపల్లి చంద్రశేఖర్, దేవి రమణ, కొత్త మోహన్, గంధం తిరుపతి, రాగుల చిన్న మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

ఫీల్డ్ అసిస్టెంట్ నియామక పరీక్షలు ప్రశాంతం

రామగిరి, ఏప్రిల్ 20: రాష్ట్ర హైకోర్టు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉద్యోగాల నియామక పరీక్షలు ఆదివారం మంథని జేఎన్‌టీయూ ఇంజినీరింగ్ కళాశాలలో ఆదివారం ప్రశాంతంగా ముగిశాయి. చివరి రోజు మూడు సెషన్స్‌లో పరీక్షలు జరిగాయి. ఉదయం ఫీల్డ్ అసిస్టెంట్‌కు జరిగిన పరీక్షలో 64 మంది హాజరయ్యారు. 36 మంది గైర్హాజరయ్యారు. మధ్యాహ్నం రికార్డు అసిస్టెంట్ పరీక్షలో 58 మంది హాజరయ్యారు. సాయంత్రం అసిస్టెంట్ పరీక్షలకు 67 మంది హాజరైనట్లు తెలిపారు. ఎస్ఐ చంద్రకుమార్ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

పోటీలను ప్రారంభిస్తున్న మనాలి ఠాకూర్

క్రికెట్ పోటీలు ప్రారంభం

పాలకుర్తి, ఏప్రిల్ 20: ఆర్‌పీఎల్ క్రికెట్ పోటీలు మండలం లోని బసంత్‌నగర్ క్లబ్ మైదానంలో ప్రారంభమయ్యాయి. మక్కాన్ సేవా సమితి అధ్యక్షురాలు మనాలి ఠాకూర్ ఈ పోటీలను ఆదివారం ప్రారంభించారు. కాగా, ఈపోటీలలో పాలకుర్తి, అంతర్గాం మండలాలకు చెందిన 34 జట్లు పాల్గొంటు న్నాయి. కాగా, మొదటి రోజు కుక్కలగూడురు, కుందనపల్లి జట్ల మధ్య హోరాహోరీగా పోటీలు జరిగాయి. పోటీలను తిలకించేందుకు క్రీడాకారులు తరలివచ్చారు.

మడేలయ్య ఆలయంలో దాసరి పూజలు

దాసరిని సన్మానిస్తున్న నాయకులు

పెద్దపల్లి రూరల్, ఏప్రిల్ 20: మండలంలోని రాఘవాపూర్‌లో నూతనంగా నిర్మించిన రజక కులస్తుల ఆరాధ్యదైవం మడేలయ్య (శ్రీ మడేలేశ్వరస్వామి) ఆలయంలో విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం వైభవంగా జరిగింది. భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చి పూజలు చేశారు. ఈ వేడుకలకు పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి హాజరై స్వామి వారిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో పలువురు రజక సంఘం నాయకులు, వివిధ కుల సంఘాల నాయకులు, వివిధ పార్టీల నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. మడేలయ్య దేవాలయ విగ్రహాల దాత మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డిని ఈ రజక సంఘం, బీఆర్ఎస్ నాయకులు పూలమాలలు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.

వధూవరులను ఆశీర్వదించిన దాసరి

పెద్దపల్లి, ఏప్రిల్ 20: బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు గండు రంగయ్య – విజయ దంపతుల కూతురు వివాహ వేడుకలు ఆదివారం స్థానిక ఆర్ఆర్ గార్డెన్‌లో జరిగింది. మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి హాజరై వధూవరులు శ్వేత –హరికృష్ణను ఆశీర్వదించారు. ఆయన వెంట బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు ఉప్పు రాజ్‌కుమార్, లైశెట్టి భిక్షపతి, పూదరి చంద్రశేఖర్ ఉన్నారు.

గుడుంబా అమ్ముతున్న మహిళ పై కేసు

రామగిరి, ఏప్రిల్ 20 : గుడుంబా విక్రయాలు చేస్తున్న మహిళపై కేసు నమోదు చేసినట్లు రామగిరి ఎస్సై చంద్రకుమార్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం బేగంపేట గ్రామంలో ఆదివారం తమ పోలీస్ సిబ్బందితో కలిసి పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా గుడుంబా అమ్ముతున్న కోటగడ్డల రమాదేవి తన ఇంటి వద్ద గుడుంబా అమ్ముతుండగా ఆమె వద్ద నుంచి మూడు లీటర్ల గుడుంబా స్వాధినం చేసామన్నారు. ఎవరైన గుడుంబా అమ్మిన చట్ట పరమైన చర్యలు తప్పవన్నారు.

ఆయన కళ్లు సజీవం

రామగిరి, ఏప్రిల్ 20: మరణించినా అతని కళ్లు మాత్రం ఈ లోకాన్ని చూస్తూనే ఉన్నాయి. బేగంపేటకు చెందిన చిప్ప సంపత్ (37) గుండెపోటుతో శనివారం సాయంత్రం హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు దవాఖానాలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. అతనికి భార్య సంధ్య, కూతురు లక్ష్మీ ప్రసన్న ఉన్నారు. సంపత్ మృతితో కుటుంబ సభ్యులు శోకసంద్రంలో మునిగిపోయారు. కళ్లు దానం చేస్తే మరో ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించిన వాడవుతాడని వారి దగ్గరి బంధువు సారయ్య, వెంకటరమణ కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించగా నేత్రదానానికి అంగీకరించారు. ఆదివారం ఎల్‌వీ ప్రసాద్ ఐ బ్యాంకు టెక్నీషియన్ ప్రదీప్ నాయక్ నేత్రాలను సేకరించారు. కుటుంబ సభ్యులను సదాశయ ఫౌండేషన్ అధ్యక్ష, కార్యదర్శులు శ్రవణ్ కుమార్, లింగమూర్తి, గౌరవ అధ్యక్షులు రామకృష్ణారెడ్డి, నూక రమేశ్, ప్రచార కార్యదర్శి వాసు అభినందనలు తెలిపారు.

బిడ్డ పెళ్లికి చేసిన అప్పులు తీర్చలేక ఆత్మహత్య

తిరుపతిగౌడ్ (ఫైల్)

ఓదెల, ఏప్రిల్ 20: కూతుళ్ల వివాహానికి చేసిన అప్పులు తీర్చలేక ఓ నిరుపేద తండ్రి తనువు చాలించిన ఘటన తీవ్ర విషాదాన్ని నింపింది. వివరాలు ఇలా ఉన్నాయి. పొత్కపల్లి గ్రామానికి చెందిన సుధగోని తిరుపతిగౌడ్ (50)కు ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. కాగా వారికి వివాహాలు చేశాడు. దీంతో అప్పులు పెరిగిపోగా తీర్చే పరిస్థితి లేకపోవడంతో తీవ్ర మనోవేదనకు గురై శనివారం రాత్రి పొత్కపల్లిలో ఎక్స్‌ప్రెస్ రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నట్లు గ్రామస్థులు తెలిపారు. గత కొంత కాలంగా హైదరాబాద్‌కు వెళ్లి ప్రైవేట్ కంపెనీలో సెక్యూరిటీ గార్డు పని చేసేవాడు. ఆ పనులతో అప్పులు తీర్చేలేక ఆర్థిక ఇబ్బందులతో కుమిలిపోయి ఆత్మహత్యకు పాల్పడినట్లు పేర్కొన్నారు. కూతుర్ల పెండ్లికి చేసిన అప్పులతో తండ్రి ఆత్మహత్య చేసుకున్న ఘటనతో మండలంలో విషాదం నెలకొంది. మృతుడి భార్య రమ ఫిర్యాదు మేరకు రామగుండం రైల్వే హెడ్‌కానిస్టేబుల్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ట్రాక్టర్ ఢీకొని రైతు మృతి

తిరుపతిగౌడ్ (ఫైల్)

గుండ్లపల్లి గ్రామంలో ట్రాక్టర్ ఢీకొన్న ప్రమాదంలో ఎడవెల్లి రాజి రెడ్డి(90) అనే రైతు ఆదివారం సాయంత్రం మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. గుండ్లపల్లి గ్రామంలో హార్వెస్టర్‌తో వరి పొలం కోయించడానికి రైతు రాజిరెడ్డి ఉండ గా ఈ ప్రమాదం జరిగింది. తన పొలం పక్కన రైతు పొలాన్ని హార్వెస్టర్‌తో రైతు కోయిస్తుండగా, ఆ హార్వెస్టర్‌ను తన పొలానికి తీసుకువెళ్లెందు కోసం పక్కనే ఉన్న ట్రాక్టర్ వద్ద కూర్చున్నాడు. ఆ ట్రాక్టర్ డ్రైవర్ వృద్ధు డిని గమనించక వెనకకు తీస్తుండగా రాజిరెడ్డికి ట్రాక్టర్ తగిలి తీవ్ర గాయాలు అయ్యాయి. వెంటనే దవాఖానకు తరలి స్తుండగా మార్గ మధ్యంలో మృతి చెందినట్లు తెలిపారు.

యేసు క్రీస్తు త్యాగం గొప్పది

మాట్లాడుతున్న శ్రీనుబాబు

మంథని, ఏప్రిల్ 20: యేసుక్రీస్తు త్యాగం గొప్పదని శ్రీపాద ట్రస్టు చైర్మన్ దుద్దిళ్ల శ్రీనుబాబు పేర్కొన్నారు. ఈస్టర్ పండుగ సందర్భంగా ఆదివారం మంథని మున్సిపల్ పరిధిలోని శ్రీపాద కాలనీలోని సీయోను చర్చిలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి హాజరై క్రైస్తవులకు స్వీట్లు తినిపించి ఈస్టర్ శుభాకాంక్షలు తెలిపారు. పాస్టర్ మహేష్‌ను సన్మానించారు. ఇంటర్నేషనల్ మిషన్స్ ఇండియా ప్రధాన కార్యదర్శి అంకరి కుమార్, సంఘ పెద్దలు ఎంకే జోసెఫ్, మంథని ప్రసాద్, అందే రమేష్, ప్రేమ్ కుమార్, సదానందం, కుమార్, ఈర్ల సదా నందం, నాయకులు పెంద్రు రమాదేవి, బానయ్య, ఐలి ప్రసాద్‌లు పాల్గొన్నారు.

సింగరేణిని ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లో పెడితే ఊరుకోం

- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

గోదావరిఖని, ఏప్రిల్ 20: వందేళ్లకు పైగా చరిత్ర కలిగిన తెలంగాణలోని ఏకైక ప్రభుత్వరంగ సంస్థ సింగరేణిని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లో పెడితే చూస్తు ఊరుకోమని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు హెచ్చరించారు. ఆదివారం ఎన్టీపీసీలోని శ్రీమయి ఫంక్షన్‌హాల్ ఏర్పాటు చేసిన మాదన నారాయణ హాల్‌లో జరిగిన సింగరేణి యువ కార్మికుల సదస్సులో ఆయన మాట్లాడారు. ప్రైవేట్ రంగంలో ఉన్న సింగరేణిని ఎందరో నాయకులు తమ జీవితాలను, ప్రాణాలను త్యాగం చేసి యూనియన్ ఆధ్వర్యంలో ప్రభుత్వరంగ సంస్థగా మార్చుకున్నట్లు తెలిపారు. మళ్లీ సింగరేణిని ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లోకి వెళ్లకుండా అడ్డుకునేందకు సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఉద్యమాలతో రక్షించుకుందామన్నారు. సింగరేణిలో నాటి నుంచి నేటి వరకు అనేక ఉద్యమాలు నిర్వహించి కార్మిల సంక్షేమం కోసం అనేక హక్కులు సాధించిన చరిత్ర సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్‌కు ఉందని ఆయన గుర్తు చేశారు. కేంద్రం వ్యతిరేక విధానాలతో సింగరేణికి కొత్త గనులు రాకపోవడం, ఉన్న గనులను ఓపెన్‌కాస్ట్‌లుగా మార్చడంతో కార్మికుల సంఖ్య తగ్గుతుందన్నారు. కొత్త గనులతోనే సింగరేణి మనుగడ కొనసాగుతుందని, లేకుంటే యువ కార్మికులకు ఉద్యోగ భద్రత కరువుతుందన్నారు. సింగరేణికి బకాయి పడిన వేల కోట్ల రూపాయిల ను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. యూనియన్ ఆర్జీ–1 బ్రాంచీ కార్యదర్శి ఆరెపల్లి పోశం అధ్యక్షతన జరిగిన సదస్సులో ఏఐటీయూసీ కేంద్ర ఉపాధ్యాక్షుడు ఎల్ ప్రకాశ్, ఉప ప్రధానకార్యదర్శులు మడ్డి ఎల్లా గౌడ్, వైవి వరావు, కందికట్ల వీరభద్రం, కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి, ఆర్గనైజింగ్ కార్యదర్శిలు కందుకూరి రాజరత్నం, జూపాక రాంచందర్, ఆర్జీ–2,3 బ్రాంచీ కార్యదర్శిలు జీగురు రవీందర్, మందల రాంచంద్రారెడ్డి, ఉపాధ్యాక్షులు మాదన మహేశ్, సంకె అశోక్, కోశాధికారి ఎస్ వెంకట్‌రెడ్డి, సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు గోసిక మోహన్, గౌతం గోవర్ధన్, కనకరాజ్, సూర్య, రేణికుంట్ల ప్రీతం ఉన్నారు.

గుండె జబ్బు లొస్తున్నాయి...తస్మాత్ జాగ్రత్త

మాట్లాడుతున్న డాక్టర్ అనీష్

కోల్‌సిటీ, ఏప్రిల్ 20: ఒకప్పుడు 50 ఏళ్లు పైబడిన వారికి గుండె జబ్బులు వచ్చేవనీ, కానీ ఇప్పుడు కాలం మారింది... వయసుతో సంబంధం లేకుండానే చిన్నాపెద్ద, మగ, మహిళ అందరికీ గుండె జబ్బులొస్తున్నాయనీ, స్వీయ జాగ్రత్తలే మార్గమని కరీంనగర్ మెడికవర్ హాస్పిటల్ కార్డియాలజిస్టు అనీష్ పబ్బ అన్నారు. గోదావరిఖనిలోని సింగరేణి స్టేడియంలో 'గుండె జబ్బులు – చికిత్స విధానం' అనే అంశంపై ఆదివారం నిర్వహించిన 'హెల్త్ టాక్'కు విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా వాకర్స్, సింగరేణి కార్మిక, రిటైర్డ్ కార్మిక కుటుంబాలు, మహిళలు, యువతీ యువకులకు ఉచితంగా గుండె వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా డాక్టర్ అనీష్ మాట్లాడుతూ ప్రతి రోజూ క్రమం తప్పకుండా వాకింగ్, వామప్ చేసే వారు సైతం జాగ్రత్తగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. దూమపానం, మద్యపానం, ఫాస్ట్‌ఫుడ్, నాన్‌వెజ్ తీసుకోవడం, అధిక బీపీ, షుగర్ ఉన్న 30 యేళ్ల పైబడిన వారు రిస్క్‌లో ఉన్నట్లే అని సూచించారు. మెడికవర్ సెంటర్ హెడ్ గుర్రం కిరణ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆస్పత్రి ఎమర్జెన్సీ ఫిజిషియన్ డా.వేముల సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ ఎండీ ముస్తఫా, పెద్దెల్లి తేజస్వి ప్రకాశ్, వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు జక్కం శ్రీనివాస్, మార్కెటింగ్ మేనేజర్ కోట కరుణాకర్, హరీష్, యూనస్, రమేష్‌తోపాటు అధిక సంఖ్యలో వాకర్స్ పాల్గొన్నారు.

నాలుగు లేబర్ కోడ్‌ల రద్దుకు పోరాటం

పోస్టర్లు విడుదల చేస్తున్న నాయకులు

రామగిరి, ఏప్రిల్ 20: సింగరేణి ఆర్జీ–3 పరిధిలోని ఓసీపీ–1లో ఆదివారం ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో మేడే పోస్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ వెంకన్న మాట్లాడారు. బీజేపీ పాలనలో దేశంలో కార్మిక వర్గానికి ఉద్యోగ భద్రత లేదని, ప్రభుత్వ రంగ పరిశ్రమల్లో పర్మినెంట్ కార్మికులకు బదులుగా కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ కార్మికులను నియమిస్తున్నారని పేర్కొన్నారు. లేబర్ కోడ్ రద్దుకు మేడే స్ఫూర్తిగా పోరాడుదామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పీ నరేశ్, రాజనర్సు, లింగయ్య, శ్రీనివాస్, సంపత్, ఇమామ్, రాజమౌళి, పీరయ్య, హైమద్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

రాష్ట్ర అధ్యక్షుడిగా పెగడ రమేశ్

నియామకపత్రం అందుకుంటున్న రమేశ్

పెద్దపల్లి, ఏప్రిల్20: జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి యూత్ రాష్ట్ర అధ్యక్షుడిగా పెగడ రమేశ్ యాదవ్ ఎన్నికయ్యారు. హైదరాబాద్‌లోని బషీర్‌బాగ్ ప్రెస్ క్లబ్‌లో రాష్ట్ర ప్లీనరీ సమావేశంలో సంఘం జాతీయ అధ్యక్షుడు మేకల రాములు యాదవ్ రమేశ్ యాదవ్‌ను రాష్ట్ర అధ్యక్షుడిగా ప్రకటించారు. బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య, మేకల రాములు యాదవ్ కలిసి నియామక పత్రం అందజేశారు. తన నియామకానికి సహకరించిన సంఘం నాయకులకు నాయకులకు రమేశ్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భగా జిల్లా లోని బీసీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

అపూర్వ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

ఓదెల, ఏప్రిల్ 20: ఓదెల జిల్లా పరిషత్ హైస్కూల్‌లో 1999–2000 బ్యాచ్ పదో తరగతి విద్యార్థులు ఆదివారం అపూర్వ సమ్మేళనం ఏర్పాటు చేసుకున్నారు. పదో తరగతి పూర్తయి 25 ఏళ్లు గడిచిన సందర్భంగా సిల్వర్ జూబ్లీ వేడుకలను ఘనంగా నిర్వహించారు. తమకు చదువు చెప్పిన గురువులను సన్మానించారు. రోజంతా ఆట,పాటలతో సంతోషంగా గడిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్, ఉస్మానియా యూనివర్శిటీ ప్రొఫెసర్ నతానియల్, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.


మొక్కనాటి నీరు పోస్తున్న ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్, పక్కన ఆర్జీ-1 జీఎం

సింగరేణి ప్రజాపార్కు ప్రారంభం

గోదావరిఖని, ఏప్రిల్ 20: పట్టణంలోని తిలక్‌నగర్ డౌన్‌లో స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ వద్ద సింగరేణి ఆర్జీ–1 ఆధ్వర్యంలో సింగరేణి ప్రజా పార్కును ఆదివారం ప్రారంభించారు. రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్, ఆర్జీ–1 జీఎం లలిత్‌కుమార్‌లు అతిథులుగా పాల్గొని పార్కును ప్రారంభించారు. డీజీఎం పర్సనల్ కిరణ్‌బాబు, డీజీఎం ఫారెస్ట్ కర్ణ, డీజీఎం ఏరియా వర్కుషాప్ జితేందర్‌సింగ్, ఎస్‌సీ సివిల్ వరప్రసాద్, సీనియర్ పీఓ హన్మంతరావు, నాయకులు మహంకాళిస్వామి, బొంతల రాజేశ్, పెద్దెల్లి ప్రకాశ్, ముస్తఫా, పొలసాని శ్రీనివాస్, ఏరియా సెక్యూరిటీ అధికారి వీరారెడ్డి ఉన్నారు.

నేటి ప్రజావాణి రద్దు

పెద్దపల్లి, ఏప్రిల్20: పెద్దపల్లి కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించాల్సిన ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. భూ భారతి, కొత్త ఆర్వోఆర్ రెవిన్యూ చట్టం అమలు నేపథ్యంలో జిల్లాలో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నందున ప్రజావాణి రద్దు చేస్తున్నట్లు వెల్లడించారు.

మే డే ఘనంగా నిర్వహించాలి

కరపత్రాలు విడుదల చేస్తున్న నాయకులు

పెద్దపల్లి టౌన్, ఏప్రిల్ 20 : ప్రపంచ కార్మిక దినోత్సవం మే డేను ఘనంగా నిర్వహిచాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు డిమాండ్ చేశారు. సీఐటీయూ కార్యాలయంలో ఆదివారం కర పత్రాలు విడుదల చేశారు. నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తు మే 20న దేశ వ్యాప్త సమ్మెలో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఇక్కడ సీఐటీయూ నాయకులు భిక్షపతి, జ్యోతి, గణేశ్, శ్రీనివాస్ ఉన్నారు.

అగ్నిమాపక వారోత్సవాలు

వాల్ పోస్టర్లు విడుదల చేస్తున్న ఫైర్ అధికారులు

మంథని, ఏప్రిల్ 20: అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా అగ్నిమాపక కేంద్రాధికారి శివశంకర వరప్రసాద్ ఆధ్వర్యంలో ఆదివారం రైస్ మిల్లుల్లోని సిబ్బంది, కార్మికులు, ప్రజలకు అగ్ని ప్రమాదాల పై అవగాహన కల్పించారు. ఆనంతరం విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన అగ్నిమాపక దళ సిబ్బందికి మంథని అగ్నిమాపక కేంద్రం వద్ద నివాళులర్పించి మౌనం పాటించారు. కార్యక్రమంలో లీడింగ్ ఫైర్‌మెన్లు సదానందం, దేవేందర్, సిబ్బంది పాల్గొన్నారు.

అంబలి పంపిణీ కేంద్రం ప్రారంభం

రామగిరి, ఏప్రిల్ 20: మండలంలోని నాగెపల్లి ఎక్స్‌రోడ్డు వద్ద అడప మహేశ్ తన తల్లిదండ్రులు లలిత–ఓదెలు, కుమారుడు అడప సూరజ్ జ్ఞాపకార్థం అంబలి పంపిణీ కేంద్రం ఏర్పాటు చేశారు. మాజీ సర్పంచ్ కొండవేన ఓదెలు యాదవ్ ఆదివారం ఈ కేంద్రాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు గద్దల శంకర్, అడప సుధాకర్, నిమ్మల సారయ్య పాల్గొన్నారు.

సర్టిఫికెట్లు పంపిణీ

ఫర్టిలైజర్‌సిటీ, ఏప్రిల్ 20: విశ్వహిత సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత కుట్టు శిక్షణను పూర్తి చేసుకున్న 23 మంది మహిళలకు ఆదివారం స్థానిక శారదానగర్‌లోని విశ్వహిందూ పరిషత్ భవన్‌లో శిక్షణ సర్టిఫికెట్లను పంపిణీ జరిగింది. ఈ కార్యక్రమానికి విశ్వహిందూ పరిషత్ క్షేత్ర సంఘటన మంత్రి గుమల్ల సత్యంజీ, విశ్వహిందూ పరిషత్ విభాగ కార్యదర్శి అయోధ్య రవీందర్ అతిథులుగా పాల్గొని సర్టిఫికెట్లను అందజేసి మాట్లాడారు. ఇక్కడ నాయకులు మ్యాడగోని రవీందర్, ట్రస్ట్ శిక్షకురాలు ఆరెల్లి మమత, లలిత, కోట తిరుమల, స్వప్న, ఇందిరా, సత్యశ్రీ, శ్రావణి, శ్రీవాణి, ప్రియ, మహేశ్వరి, సాయి, రమ్య ఉన్నారు.

'నారాయణ' విద్యార్థులకు బహుమతులు

ఫర్టిలైజర్‌సిటీ, ఏప్రిల్ 20: గోదావరిఖనిలోని నారాయణ పాఠశాల విద్యార్థులు సీనాప్స్, ఒలింపియాడ్, ఐఎస్ఎంవో, ఐఎస్ఎస్‌వో పోటీ పరీక్షలో ప్రతిభ చూపి జాతీయస్థాయిలో ర్యాంకులు సాధించి బహుమతులు అందుకున్నారు. హైదరాబాద్ లోని రవీంద్రభారతిలో జరిగిన కార్యక్రమంలో 1–5వ తరగతికి చెందిన దూస రిషికేశ్, వేగోళపు అవిశ్‌రెడ్డి, శ్రీరాములు, సంజయ్, భూక్య అవంతిక, పార్థవకృష్ణ, సుంక అక్షయరాజ్, సిరంగి అశ్విన్, పడాల అద్వైత్, అక్షర జ్యోషిక, అప్పాల కార్తికేయలు నారాయణ పాఠశాలల జీఎం గోపాల్‌రెడ్డి చేతుల మీదుగా అందుకున్నారు.

మారుపేర్ల సమస్య పరిష్కరించకుంటే ఆందోళనలు

గోదావరిఖని, ఏప్రిల్ 20: సింగరేణిలో మారుపేర్లు, విజిలెన్స్ పెండింగ్ కేసుల సమస్యలను నెల రోజుల్లో పరిష్కరించకపోతే ధర్నాలు, సమ్మెలతో ఆందోళన చేపట్టాల్సి వస్తుందని సీపీఐ పార్టీ కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. ఆదివారం యువ కార్మికుల సదస్సులో మారుపేర్ల సమస్య పరిస్కారం కోసం బాధితులు ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు. స్పందించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ నెల క్రితం జరిగిన స్ట్రక్చర్ సమావేశంలో మారుపేర్ల సమస్య పరిష్కారంపై చర్చించగా యాజమాన్యం స్పందించి త్వరలో కమిటీ ఏర్పాతో సమస్యను పరిష్కారిస్తామని పేర్కొని నెలలు గడిచిన పరిష్కారం కాలేదన్నారు. త్వరలో మారుపేర్ల సమస్య సాధన కోసం ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు.

రైతులకు తక్‌పట్టీలు ఇవ